జగిత్యాల టవర్ సర్కిల్: పట్టణంలో వేదికపై గురువులతో పూర్వ విద్యార్థులు

వెల్గటూర్: ఎండపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో వేదికపై గురువులతో పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జగిత్యాల టవర్ సర్కిల్/వెల్గటూర్, జూలై 14: జగిత్యాలలోని వివేకానంద హైస్కూల్ 1992–93 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక వాసవి గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించారు. 31 సంవత్సరాల తర్వాత మిత్రులంతా ఒకే చోట చేరి తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వివిధ కారణాలతో మృతి చెందిన గురువులు, తోటి మిత్రుల ఆత్మశాంతి కోసం 2 నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. గురువులను శాలువాలు, పూల బొకేలతో సన్మానించారు. అలాగే, ఎండపల్లి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల 2003–04 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యవర్గం

పెగడపల్లి, జూలై 14: మండల కేంద్రంలో ఆదివారం రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాటం నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా చెర్లకోల వేణుగోపాల్‌రెడ్డి, కోశాధికారిగా ఎన్‌రెడ్డి సత్యనారాయణరెడ్డి, గౌరవాధ్యక్షులుగా గుజ్జుల ప్రసాద్‌రెడ్డి, కాటం సురేందర్‌రెడ్డి, తడ్కమడ్ల రాంరెడ్డి, మూల వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జాల శ్రీకాంత్‌రెడ్డి ఎన్నికయ్యారు. అలాగే, ఉపాధ్యక్షులుగా భూమాడి గంగారెడ్డి, తడ్కమడ్ల శ్రీనివాస్‌రెడ్డి, జాల అశోక్‌రెడ్డి, కాసం శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన సలహాదారులుగా పందిల్ల మల్లారెడ్డి, కాటం వెంకటరెడ్డి, మూల గోపాల్‌రెడ్డి, గండ్ర మహిపాల్‌రెడ్డి, గండ్ర మునీందర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శిగా గండ్ర రమణారెడ్డి ఎన్నికయ్యారు.

పొంచి ఉన్న ప్రమాదం

వంతెన పిల్లర్లపై పెరుగుతున్న రావిచెట్లు

మెట్‌పల్లి మండలం వెల్లుల్ల గ్రామం వద్ద ఎస్సారెస్పీ కాలువపై గల వంతెనకు ప్రమాదం పొంచి ఉంది. పిల్లర్లపై రావిచెట్లు పెరిగి పగుళ్లు వస్తున్నాయి. ఎస్సారెస్పీ కాకతీయ కాలువ నిర్మించిన సమయంలోనే వెల్లుల్ల వద్ద నీటిని ఆపేలా ఐదు తలుపులతో వంతెనను నిర్మించారు. నిత్యం ఆత్మకూర్, ఆత్మనగర్, రామలచ్చక్కపేట, జగ్గసాగర్, రంగారావుపేట, మెట్లచిట్టాపూర్, విట్టంపేట, నిజామాబాద్ జిల్లా భీంగల్, చౌట్‌పల్లి గ్రామాల నుంచి వెల్లుల్ల వంతెన మీదుగానే మెట్‌పల్లికి వేలాది వాహనాలు వెళ్తుంటాయి. అయితే, బండరాళ్లతో నిర్మించిన పిల్లర్లలో కొన్నేళ్ల నుంచి రావిచెట్లు పెరుగుతున్నాయి. దీంతో వంతెన పగుళ్లు వచ్చి దెబ్బతింటున్నది. సంబంధిత అధికారులు స్పందించి రావి చెట్లను తొలగించి వంతెన దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. **-మెట్‌పల్లి రూరల్, జూలై 14**

రాయికల్ అభివృద్ధిని విస్మరించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు

- రాయికల్ మున్సిపల్ బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు

రాయికల్, జూలై 14: అభివృద్ధి అంటే కేవలం జగిత్యాల డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలే అన్నట్టుగా ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని మున్సిపల్ బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. జగిత్యాల నియోజకవర్గంలో నాలుగు మండలాలతో పాటు రెండు మున్సిపాలిటీలు ఉంటే ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కేవలం జగిత్యాల పట్టణాభివృద్ధి, డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలపైనే పోటాపోటీగా మంత్రులకు వినతి పత్రాలు అందజేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు కేవలం జగిత్యాల పట్టణ ప్రజలే కాదు, నియోజకవర్గ ప్రజలందరూ ఓట్లు వేస్తే ఎమ్మెల్యేగా గెలిచారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. నియోజకవర్గంలోని ఓ ప్రాంత అభివృద్ధిపై ఆసక్తి చూపడం మరో ప్రాంతంపై చిన్నచూపు చూడడం సరికాదన్నారు. 2027లో జగిత్యాల నియోజకవర్గం డిలిమిటేషన్‌లో ఉందనే భావనతోనే రాయికల్ పట్టణం, మండలంపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు చిన్నచూపు చూడడం సమంజసం కాదన్నారు. అభివృద్ధి కోసం పార్టీ మారాను అని చెబుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపించాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు అభివృద్ధికి నిధులు మంజూరు చేయించాలన్నారు. రాయికల్ పట్టణం, మండలంలో నిలిచిపోయిన డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయించాలన్నారు. పట్టణంలో టీఎఫ్ఐడీసీ నిధులకు సంబంధించిన పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు మ్యాకల కాంతారావు, తురగ శ్రీధర్ రెడ్డి, మహేశ్ గౌడ్, మారంపల్లి సాయికుమార్, లతిక–అనిల్, సువర్ణ–సత్యనారాయణ, నాయకుడు గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం

కోరుట్ల, జూలై 14: భజరంగ్‌దళ్ పట్టణ నూతన కమిటీని నియమిస్తూ ఆదివారం భజరంగ్ దళ్ జిల్లా సహ సంయోజక్ గజం రాజు, విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి చెట్‌పల్లి శంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. పట్టణ కన్వీనర్‌గా వనతడుపుల జయ ప్రకాశ్, కో–కన్వీనర్లుగా సేనాపతి కృష్ణచంద్ర, గంగాధరి రోహన్, బోయిని మహేశ్, సురక్ష ప్రముఖ్‌గా ఇట్యాల రాము, సహ ప్రముఖ్‌గా ఎల్ల అనిల్, సేవా ప్రముఖ్, సహ ప్రముఖ్, గోరక్ష ప్రముఖ్, సహ ప్రముఖ్, కళాశాల ప్రముఖ్, బాలోపాసన్ ప్రముఖ్, ప్రచారక్ ప్రముఖ్‌లుగా తొగరి ఉదయ్, దువ్వాక ఉదయ్, తోట దనుష్, బొండ్ల సాయి, బెజ్జారపు రోహిత్, గొల్లపల్లి అర్జున్, దువ్వాక శివ, నిఖిలేశ్, చిప్ప నితీన్ నియమితులయ్యారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

అభివృద్ధే ధ్యేయంగా పార్టీలో చేరా

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, జూలై 14: నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీలో చేరానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్‌లో జిల్లా కేంద్రానికి చెందిన 110మంది లబ్ధిదారులకు రూ.25,82,200 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వివిధ దవాఖానల్లో చికిత్స చేయించుకుని సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆర్థిక సాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇక్కడ కౌన్సిలర్లు, పట్టణ, యూత్ నాయకులు, ఉన్నారు.

ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు

జగిత్యాల పావని కంటి దవాఖాన, ఆపీ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన 15 మందికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేశారు. ఆపీ, రోటరీ క్లబ్ సభ్యులు మంచాల కృష్ణ, కొత్త ప్రతాప్, కాశీరావు, సాగర్ రావు, దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిగా సత్యనారాయణ

కథలాపూర్, జూలై 14: మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా కథలాపూర్ మండలం చింతకుంటకు చెందిన చెదలు సత్యనారాయణ ఎన్నికయ్యారు. సత్యనారాయణ ఎన్నికపై మండల మున్నూరుకాపు సంఘం సభ్యులు, ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

అంబేద్కర్ అందరివాడు

మెట్‌పల్లి, జూలై 14: అంబేద్కర్ అందరివాడని కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ పేర్కొన్నారు. పట్టణంలోని నరేందర్‌రెడ్డి గార్డెన్‌లో ఆదివారం జై భీమ్ సోల్జర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాస్వామ్యవాదుల సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలోని అన్ని రాజకీయపార్టీలు అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకుని సముచిత గౌరవం ఇస్తున్నాయన్నారు. నాయకులు బత్తుల నరేశ్, రెంజర్ల రాజేశ్, అద్దంకి నాగమణి, పేట అశోక్, మేకల తుకారాం, బత్తుల భరత్, అడ్వకేట్ శేఖర్, నీరేటి శేఖర్ పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

జగిత్యాల టవర్ సర్కిల్, జూలై 14: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ, అలిశెట్టి ఈశ్వరయ్య, కొక్కు గంగాధర్, తిరుపురం రాంచందర్, సూర్యప్రకాశ్, మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవుడికి ప్రత్యేక పూజలు

కోరుట్ల రూరల్, జూలై 14: మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామ శివారులో గల గుట్టపై గల కాలభైరవస్వామికి ఆదివారం గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కుల సంఘాల సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీక బోనాలు

బోనాల వేడుకకు హాజరైన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి

జగిత్యాల, జూలై 14: తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీక బోనాలు అని ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి–లక్ష్మణ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో పద్మశాలీ సేవా సంఘం (వాణీనగర్), తారకరామానగర్, గోవిందపల్లె, వెంకటాద్రీనగర్‌కాలనీ ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలు చేశారు. ఈ వేడుకలకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి హాజరై మాట్లాడారు. కౌన్సిలర్లు గుర్రం రాము, దాసరి లావణ్య–ప్రవీణ్, కొలగాని సత్యం, ప్రేమలత, దేవేందర్ నాయక్, పద్మశాలీ సేవా సంఘం సభ్యులు, వెంకటాద్రీనగర్ కాలనీ వాసులు, టీఆర్‌నగర్ శ్రీలోకమాత పోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కంటి శస్త్ర చికిత్స కోసం కరీంనగర్‌కు వెళ్తున్న పట్టణ వాసులు

ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు

జగిత్యాల, జూలై 14: కరీంనగర్ జిల్లాలోని రేకుర్తి కంటి దవాఖానలో జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలువురికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు తాటిపాముల వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ల శంకర్, కోశాధికారి గుండేటి గంగాధర్, చార్టర్ ప్రెసిడెంట్ శ్రీరాముల సుదర్శన్, కుందారపు జలందర్, వడ్లగట్ల గోపి, దోపటి దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

మేడిపల్లి, జూలై 14: భీమారంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని హైదరాబాద్‌లోని జ్యోతిబా పూలే ప్రజా భవనంలో ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలిసి విన్నవించారు. అలాగే, మేడిపల్లి మండలం కాచారంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను 132/33 కేవీగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు విప్ తెలిపారు.

నిధులు మంజూరు చేయాలని మంత్రి భట్టి విక్రమార్కకు విన్నవిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

కొత్త చట్టాలపై అవగాహన

మల్లాపూర్, జూలై 14: మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొత్త చట్టాలపై ఆదివారం ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు నూతన చట్టాలపై తప్పనిసరిగా అవగాహన ఉండాలని, ప్రజలకు సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ కిరణ్‌కుమార్

నమస్తే తెలంగాణ CLASSIFIED
TOURS & TRAVELS

★ మహాదేవ టూర్స్: 6th నవంబర్–కార్తీక మాసంలో కాశీ+12 క్షేత్రాలు. Ac Bus 20 స్లీపర్+20 సిట్టింగ్ 15 రోజులు. చార్‌ధాం 20th, సెప్టెంబర్ 3rd Ac. సంప్రదించండి: 9676637578.
NT-339536

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పరామర్శ

రాయికల్, జూలై 14: మండలంలోని సింగరావుపేట గ్రామానికి చెందిన మారంపల్లి నర్సు, చింతలూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కదుర్ల నర్సయ్య, ఆలూరు గ్రామానికి చెందిన నారాయణ ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పరామర్శించారు. ఆయన వెంట నాయకులు తదితరులున్నారు. అలాగే, కొత్తపేట గ్రామానికి చెందిన తునికి శేఖర్ ఇటీవల గల్ఫ్‌లో ఆత్మహత్య చేసుకోగా బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు. పార్టీ కార్యకర్తలు తోపారపు రవి, శ్రీకాంత్ ప్రమాదంలో గాయపడగా వెళ్లి పరామర్శించారు.

విద్యార్థినికి ఆర్థిక చేయూత

అనూషకు నగదు అందజేస్తున్న బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

మల్లాపూర్, జూలై 14: మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన అచ్చ అనూష ఎంబీబీఎస్ తృతీయ సంవత్సరం చదువుతున్నది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బద్దం గంగాధర్ స్పందించి అనూష ఎంబీబీఎస్ పూర్తయ్యే దాకా ప్రతి ఏటా తనవంతుగా రూ. 30 వేలు అందజేస్తానని ప్రకటించారు. కాగా, గంగాధర్ రూ. 30 వేలు పంపించగా, ఆదివారం బీజేపీ మండలాధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థినికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దండుగుల అంజిరాజ్, ఇట్టెడి శేఖర్‌రెడ్డి, గుజ్జెరి విజయ్, దిలీప్, రామకృష్ణ, శశికుమార్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ముత్యంపేటలో శతాధిక వృద్ధుడి మృతి

మల్లాపూర్, జూలై 14: ముత్యంపేట గ్రామానికి చెందిన సుద్దాల రాజగంగారం (108) ఆదివారం మృతి చెందాడు. రాజగంగారం భార్య ఏడేళ్ల క్రితం మృతి చెందగా, ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

డ్రమ్ములో నిల్వ ఉన్న నీటిని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్

మేడిపల్లి, జూలై 14: ఇంటితో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎన్ శ్రీనివాస్ గ్రామస్తులకు సూచించారు. భీమారం మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తికి డెంగ్యూ పాజిటివ్ నమోదు కాగా, ఆదివారం ఆయన ఆరోగ్య సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి పరిశుభ్రతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డాక్టర్ ప్రవీణ్‌చంద్ర, హెచ్ఈవో శ్రీధర్, హెచ్ఎస్ఎఫ్ పుష్ప, హెచ్ఏఎం తిరుపతిరెడ్డి, ఏఎన్ఎంలు సుశీల, సుమలత, రాధ, ఆశ కార్యకర్తలు సంధ్య, లావణ్య పాల్గొన్నారు.

విద్యార్థికి సత్కారం

విద్యార్థిని సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

మల్లాపూర్, జూలై 14: చిట్టాపూర్‌కు చెందిన గణపతి హర్షవర్ధన్‌రాజు ఇటీవల జరిగిన అథ్లెటిక్స్ రన్నింగ్ పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఆదివారం మల్లాపూర్‌లో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గణపతి హర్షవర్ధన్‌రాజును సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రాజారాం, కార్యదర్శి రాజేశ్వర్, మాజీ అధ్యక్షులు రాంప్రసాద్, సంజీవ్, నాయకులు రఘు, లచ్చన్న, భూమయ్య పాల్గొన్నారు.

వైభవంగా బోనాల పండుగ

మల్లాపూర్, జూలై 14: మండల కేంద్రంలోని దుర్గామాత ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా ఆదివారం బోనాల పండుగ నిర్వహించారు. ఈ వేడుకల్లో టీపీసీసీ నేత జువ్వాడి కృష్ణారావు, మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వీడీసీ అధ్యక్షుడు సంగ గంగరాజం, నాయకులు పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, మర్రిపల్లి మల్లయ్య, గోపిడి శ్రీనివాస్‌రెడ్డి, ఎం సత్యనారాయణగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

రాయికల్, జూలై 14: పట్టణంలో పద్మశాలీ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు చేశారు. బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోగ శ్రావణి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, జూలై 14: మండల కేంద్రంలో పద్మశాలీ సంఘం సభ్యులు పోచమ్మ బోనాలు చేశారు. సాయంత్రం రేణుకా ఎల్లమ్మ బోనాలు చేశారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్, జూలై 14: మండలంలోని భూషణరావుపేటలో గ్రామస్తులు పోచమ్మ బోనాల పండుగ నిర్వహించారు. అనంతరం ఆలయ సమీపంలో వన భోజనాలు చేశారు. ఈ వేడుకల్లో ఆయా కులసంఘాల ప్రతినిధులు, నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో న్యాయమూర్తి పూజలు

సారంగాపూర్, జూలై 14: బీర్‌పూర్ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో స్వామి వారిని ఆదివారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కే లక్ష్మణ్ కుటుంబసమేతంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు న్యాయమూర్తికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తీర్థప్రసాదాలు అందజేసి స్వామివారి శేషవస్త్రంతో సన్మానించారు. కార్యక్రమంలో అర్చకులు పెద్ద సంతోష్ కుమార్, చిన్న సంతోష్ కుమార్, మధుకుమార్, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో పూజలు చేస్తున్న న్యాయమూర్తి కుటుంబ సభ్యులు

సీపీఐ నాయకుల సమావేశం

జగిత్యాల, జూలై 14: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల ప్రయోజనాలకు ఆటంకం కల్పిస్తున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేశ్ పేర్కొన్నారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన పార్టీ పట్టణ శాఖ కార్యదర్శుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో నాయకులు ఎండీ ముక్రం, శ్రీగాద దేవదాస్, కోరుకంటి శ్రీనివాస్, తోట రమేశ్, శంషేర్, పద్మ, వెన్న మహేశ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల రూరల్, జూలై 14: జగిత్యాల రూరల్ మండలం బాలపెల్లి గ్రామానికి చెందిన ఆగమ్మ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, నాయకులు పరామర్శించారు. ఆయన వెంట నాయకులు నక్క లత–రవీందర్ రెడ్డి, గుంటి రవి, గంగారెడ్డి, చిరంజీవి, దుబ్బయ్య, బోయ గంగాధర్, ఆరె రవి తదితరులున్నారు.

కుక్కల దాడిలో ముగ్గురికి గాయాలు

సారంగాపూర్, జూలై 14: మండలంలోని లచ్చునాయక్ తండా శివారులో రహదారి వెంట వెళ్తున్న కొత్తపల్లికి చెందిన సిరిపెల్లి చంద్రయ్య, బేతాల సంజీవ్, రేచపల్లికి చెందిన సిరికొండ మల్లయ్యపై ఆదివారం కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. ముగ్గురు స్థానిక ప్రభుత్వ దవాఖానకు వెళ్లగా చికిత్స చేశారు.

నేడు విద్యుత్ అంతరాయం

మల్యాల, జూలై 14: మల్యాల 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని మల్యాల, ముత్యంపేట, రాజారాం, నూకపల్లి గ్రామాలకు సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ దయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

సారంగాపూర్, జూలై 14: మండలంలోని లచ్చక్కపేట గ్రామానికి చెందిన లచ్చన్నకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ. 42 వేల ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చెక్కును లబ్ధిదారుడికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరమణ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు

సారంగాపూర్: రేచపల్లిలో వృద్ధురాలిని పరీక్షిస్తున్న వైద్యుడు

సారంగాపూర్, జూలై 14: రేచపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం జగిత్యాలలోని సాయి స్వస్థి వెల్‌నెస్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు వైద్యులు జైపాల్ రెడ్డి, వేణు, సంతోష్, మానస, కేశవ్, జ్యోతి వివిధ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎడమల లక్ష్మారెడ్డి, లావణ్య రాథోడ్, భుక్యా సరళ, ఎండీ ఇబ్రహీం, తిరుపతి రెడ్డి, బేర మహేశ్, గంగాధర్, కొమురయ్య, శ్రీకాంత్, రాజేశం, ఎర్ర శ్రీహరి, మల్లికార్జున్, సురేశ్, వేణు, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి, జూలై 14: కోరుట్ల పట్టణంలోని శ్రీసాయి చెవి, ముక్కు, గొంతు దవాఖాన ఆధ్వర్యంలో ఆదివారం మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ దివ్యప్రసన్న సుమారు 100 మందికి వివిధ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో దవాఖాన నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

సారంగాపూర్, జూలై 14: గ్రామీణ ప్రాంత ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మాతాశిశు సంరక్షణ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి సూచించారు. మండలంలోని రేచపల్లి గ్రామంలో ఆదివారం ఆయన సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. జ్వర సర్వే చేపట్టి వివరాలు నమోదు చేసుకున్నారు. ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల, జూలై 14: పట్టణానికి చెందిన ఒకినొవా స్కూల్ ఆఫ్ కరాటే విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు కటుకం హేమంత్ కుమార్, రాహుల్, గాజెంగి కిశోర్‌ను కోచ్ అల్లె రమేశ్, టోర్నమెంట్ డైరెక్టర్ జైదేవ్ శర్మ, నిర్వాహకులు శ్రీనివాస్, నరేందర్, తెలంగాణ చీఫ్ వసంత్‌కుమార్, మొండయ్య, సాయికుమార్ అభినందించారు.

యువకుడి హఠాన్మరణం

మల్యాల, జూలై 14: అప్పటిదాకా పీరీల పండుగలో పులి వేషధారణతో సందడి చేసిన యువకుడు అంతలోనే హఠాన్మరణం చెందాడు. ఆదివారం ఈ విషాద ఘటన మల్యాల మండల కేంద్రంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన బెక్కం లక్ష్మణ్ (25) పీరీల పండుగలో పులివేషధారణతో కొద్దిసేపు నృత్యం చేశాడు. ఆ తర్వాత ఇంటికి వెళ్లి సేదతీరుతుండగా చాతిలో నొప్పి రావడంతో స్పృహ తప్పి పడిపోయాడు. కుటుంబసభ్యులు వెంటనే అంబులెన్స్‌లో దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. లక్ష్మణ్ మృతితో మల్యాలలో విషాదం అలుముకున్నది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.